REGD. NO. 40 A   విడిప్రతి 0-2-0   31-8-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 ∷ మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ∷ సంచిక 35

### రంగా — గోపాలరెడ్డిగారల వర్గాన్ని బలపరుస్తూ

# రాయలసీమలో 20 మంది సభ్యుల సంతకాలు?

## ఒక్క కర్నూలు జిల్లాలోనే 8 మంది చేవ్రాలు చేసినట్లు వార్త

—కర్నూలు, అగస్టు 30

సంతకాలు సేకరణ కార్యక్రమం జోరుగాసాగిపోతున్నది. యీరోజుకి 77 మంది చేవ్రాళ్లు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఇంకా యీ కార్యక్రమానికి పూనుకొన్నవారు, ప్రోత్సహించినవారు సంతకాలు పెట్టలేదుకాబట్టి యీ సంఖ్య 90కి తప్పక అందుకుంటుందని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

* * *

హరిజనులలో అధికసంఖ్యాకులు, తెలగవారిలో ఎక్కువ మంది యీ వర్గాన్నే బలపరుస్తున్నారు.

* * *

ప్రజాపార్టీవారు పదిమందిఅని, అందులో అయిదుమంది రంగా—గోపాలరెడ్డి వర్గాన్ని, యిద్దరు సంజీవరెడ్డిపక్షాన్ని బలపరుస్తున్నారని తెలుస్తున్నది. ముగ్గురుమాత్రం — ఇందులో మంత్రి నాగేశ్వరరావుగారుగూడా వున్నారు — యిప్పటివరకు తటస్థంగా వున్నారని, ఏ వర్గానికి బలంవుంటే, వీరు ఆ వర్గంపక్క చేరవచ్చునని గూడా ఒక రాజకీయజ్ఞుడన్నాడు.

* * *

సంజీవరెడ్డి వర్గంవారుగూడా మొదట్లో సంతకాల సేకరణ ప్రారంభించింది యదార్థమని, 16 మందిచేత సంతకాలుగూడా పెట్టించారని, ఆ తర్వాత, ఎందువల్లనో, ఆ కార్యక్రమాన్ని ముగించారని, యిక్కడ విచారించగా తెలిసింది.

* * *

తెలంగాణాకు సంబంధించి రంగారెడ్డి — చెన్నారెడ్డి వర్గం రంగాగారి వర్గంలోనే వున్నదనేది ఖాయమైనమాట. ఇందులో రంగారెడ్డిగారిది — ఏ వర్గానికి బలం ఎక్కువవుంటే, ఆ వర్గంతో చేతులుకలుపుతామనే తత్వము. చెన్నారెడ్డిమాత్రం మంచో చెడ్డో రంగాగారితో వుండాలనే అభిప్రాయం వెలిబుచ్చాడని తెలిసింది. వీరిరువురి అభిప్రాయాలు యీలావున్నా, కడకు యిద్దరూ రంగా వర్గాన్నే బలపరచుటకు వాగ్దానం చేశారని రాజకీయవర్గాలలో వినిపిస్తున్నది. అసలు సంతకాల సేకరణ వీరిమూలంగానే ప్రారంభమైనట్లుంది.


* * *

తెలంగాణాకు సంబంధించి, రామకృష్ణరావుగారి వర్గంలో వున్న మాజీమంత్రి వల్లూరు బసవరాజు అతని అనుచరులు రంగా వర్గంలో కలియవచ్చుననే వార్తయిక్కడ వినిపిస్తున్నది. పేరుకలిస్తే తెలంగాణాలో మెజారిటీ సభ్యులు రంగా — గోపాలరెడ్డి వర్గంతోనే వుంటారని విశ్వసించబడుతున్నది.

ఈ సందర్భంలో యిరువురు పలుకుబడిగల నాయకులు ఢిల్లీలో యీ వర్గానికి సహాయకారులుగా వున్నారని తెలుస్తున్నది.

* * *

—తరువాయి 8 వ పేజీలో



# "కావలి - కనుపూరు కాలువలకు ఎలాంటి అడ్డంకులులేవు"

## కావలి రైతాంగానికి ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి విశదీకరణ

### అల్లూరు విద్యుత్ప్రసార ప్రారంభోత్సవం

**ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు 27, 28, 29 తేదులందు జిల్లాలో సంచరించిన సందర్భంలో, 29తేది కావలి రైతులతో ముచ్చటిస్తూ, కావలి – కనుపూరు కాలువలకు ఎలాంటి అడ్డంకులూ లేవని విశదంచేశారు. ముఖ్యమంత్రిగారు 28 తేది అల్లూరు విద్యుత్ప్రసారానికి ప్రారంభోత్సవం గూడా గావించారు.**



ఈ నెల 28 తేది సాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, అల్లూరులో విద్యుద్దీప ప్రసారమునకు ప్రారంభోత్సవం గావించారు. ఈ ఉత్సవంలో అల్లూరు ప్రజలు పరిసర గ్రామాల రైతులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. విద్యుత్ (నిర్మాణ) శాఖ సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ జి. తిమ్మయ్య, ఎక్సిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సి. జె. రావు, విద్యుత్ (ఆపరేషన్) శాఖ సూపరింటెంగ్ ఇంజనీరు శ్రీ పార్వతీశం, డివిజనల్ ఇంజనీరు శ్రీ హనుమంతప్పగారు, జూనియర్ ఇంజనీర్లు, జిల్లాకలెక్టరు శ్రీ మొహిబుల్లా ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాటిసభకు కమ్యూనిష్టుపక్ష శాసనసభ్యుడు కామ్రేడ్ బసవారెడ్డి శంకరయ్యగారు అధ్యక్షత వహించారు.

బాలికలవాత్సల్యగీతిఅనంతరం అల్లూరుపంచాయతీఅధ్యక్షులు శ్రీ భీమవరపు లక్ష్మయ్యచౌదరిగారు ముఖ్యమంత్రికి సుస్వాగతంచెప్పుచూ, ఆంధ్రరాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కృషిలో శ్రీ గోపాలరెడ్డిగారి సేవల నుగ్గడించుచూ, పూర్వంఅల్లూరులో రూరల్ బ్యాంకు నేర్పాటుచేయుటలో సహకరించినందులకు, ప్రస్తుతం అల్లూరు గ్రామానికి విద్యుచ్ఛక్తిని లభింపజేసినందులకు శ్రీ గోపాలరెడ్డిగారికి అభివందనాలందజేశారు. అల్లూరుగ్రామానికి మంచినీటి సదుపాయము (రు. 47 వేలు ప్రజలనుండి రాబట్టి యిచ్చుటకు పంచాయితీ తీర్మానించియున్నది.)ను కలిగింపవలసినదిగాను, పశువైద్యసహాయము (వైద్యాలయమునకు భవనము కట్టించియిచ్చుటకు శ్రీ అల్లంపాటి రమణారెడ్డిగారు వాగ్దానంచేసియున్నారు.) లభింపచేయవలసినదిగాను ముఖ్యమంత్రిని కోరుచూ, "ఆంధ్రప్రదేశ్" నందుకూడా శ్రీ గోపాలరెడ్డిగారి సేవాభాగ్యమును కాంక్షించారు.

పిమ్మట సభాధ్యక్షులు కామ్రేడ్ శంకరయ్యగారు విద్యుత్ ప్రసరణోత్సవాన్ని గావించవలసినదిగా ముఖ్యమంత్రిని కోరగా, వారు తమ ముందున్న టేబిలునందే అమర్చిన మీటను నొక్కారు. వెంటనే సభాప్రాంగణమంతా విద్యుత్ కాంతితో తేజోవంతమైంది.

ముఖ్యమంత్రి విద్యుద్దీప ప్రసరణోత్సవం గావిస్తూ యిట్లనిరి:

"అల్లూరులో ప్రజోత్సాహాన్ని మరలా చూడగలిగినందుకు సంతోషం. అన్ని గ్రామాలవారు విద్యుచ్ఛక్తి కావాలని కోరుచున్నారు. అందరకూ ఒకేసారి విద్యుచ్ఛక్తి లభించడం సాధ్యంగాదు. ఆంధ్రరాష్ట్ర అవతరణ అనంతరం 600 గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చినట్లు అధికారులు చెప్పుచున్నారు. కాని ఆంధ్రలోని 17,000 గ్రామాలున్నప్పుడు యింకా విద్యుత్ సరఫరా ఎంతగానో చేయవలసియుంది. విద్యుత్ శాఖపై రు. 100 కోట్లు ఖర్చుపెడితేగాని మన అవసరాలు కొంత

—కొరవ 6.వ పేజీలో.

### రాష్ట్ర ఇనాంరైతు మహాసభ

**9 తేది విజయవాడలో**

ప్రభుత్వం తెచ్చిన బిల్లులు ఇనాందార్లకు నష్టదాయకంగా వున్నవి కాబట్టి, వాటినిగూర్చి చర్చించి, ప్రభుత్వానికి తగిన సూచనలుచేసి, వాటిని అమలుజరుపుటకు తగిన ఆందోళన కార్యక్రమాన్ని నిర్ణయించుటకు ఆంధ్రరాష్ట్ర ఇనాంరైతు మహాసభ 9—9—56 తేది విజయవాడ మెహర్ ప్యాలెస్‌లో జరుగును. శ్రీ ఆరెకపూడి రామనాధంగారు అధ్యక్షతవహింతురు. శాసనసభ్యుడు శ్రీ పి. రాజగోపాల్‌నాయుడుగారు సభను ప్రారంభింతురు. ప్రతి ఇనాం గ్రామంనుండి రైతు ప్రతినిధులు విచ్చేసి తమ సూచనలు తెల్పవలసిందిగా కోరుతున్నాము.

—కొశారు వెంకటేశ్వర్లు
ఆహ్వానసంఘ కార్యదర్శి

# లఘు విమర్శలు : :

ఎనిమిదిరోజులు యావద్భారతదేశాన్ని కలవరపెట్టిన మొరార్జీదేశాయి ప్రాయోపవేశదీక్ష ముగిసి, గుజరాత్ కల్లోలం సమసిపోవడం ముదావహమైనవిషయం. మొరార్జీ ఉపన్యసించుతున్న సమయంలో అహమ్మదాబాద్ సభలో జరిగిన అల్లరులు కేవలం కొందరు రౌడీలుచేసినవని స్పష్టమైంది. శాంతియుత, సవ్యమైన మార్గాలనువీడి, అహాయకులైన విద్యార్థులను రెచ్చగొట్టి, సభలకు రాకుండా రాళ్లురువ్వి ప్రజలనుభయపెట్టడం, భవనాలకు బస్సులకు నిప్పంటించడం, కాంగ్రెసు నాయకులపై దౌర్జన్యచర్యలుసాగించడం క్షమించరానివిషయం. దౌర్జన్యశక్తులబారినుండి శాంతియుతులైన ప్రజలను కాపాడుటకు బొంబయిప్రభుత్వం తీసుకున్న పోలీసుచర్యలు సమర్థనీయమైనవి. కఠోర నిరసనదీక్షపూని, ఆత్మబలిదానానికి సిద్ధపడి దేశనాయకుల గౌరవాన్ని కాపాడిన, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన మొరార్జీదేశాయ్ ఎంతయు అభివందనీయుడు.

◆ ◆ ◆

రాష్ట్రాల పునర్నిర్మాణం బిల్లు, బీహారునుండి కొన్ని ప్రాంతాలను పశ్చిమ బెంగాలుకు తరలించే బిల్లు పార్లమెంటు ఉభయసభల ఆమోదం పొందడం ముదావహం. ప్రెసిడెంటు ఆమోద ముద్రపడగానే యీ రెండు బిల్లులు శాసనాలవుతాయి. ఇక త్వరలో మిగతా రాజ్యాంగ సవరణ బిల్లుకూడా పార్లమెంటు ఆమోదం పొందడంతో, రాష్ట్రాల పునర్నిర్మాణం సమగ్రరూపం ధరిస్తుంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ప్రవేశపెట్టబడిన శాసనాలలోకల్లా రాష్ట్రాల బిల్లుపైననే హెచ్చువాద ప్రతివాదాలు జరగడం గమనార్హమైన విషయం. ఈ సందర్భంలో, భారతదేశ పురోగమనంలో ఈ బిల్లు ఒక ప్రధాన ఘట్టమని రాజ్యసభలో పంత్ చేసిన ఉద్ఘాటన ఎంతో సముచితంగా వుంది.

◆ ◆ ◆

ఇంత జరిగి, రాష్ట్రాల బిల్లులో కొన్ని లోపాలు లేకపోలేదు. సరిహద్దుల తగాదాల పరిష్కారానికి బిల్లు సరైన కట్టుదిట్టాలు చేయబడకపోవడం విచారకరమైన విషయం. అందులకై ఏర్పాటుచేసిన మండల సంఘాలు సమస్యా పరిష్కారానికి తోడ్పడకపోగా అవి విభిన్న దృక్పథాల వాస్తవ్యాలకు, కీచులాటకు వేదికలు కాగలవేమోననిపిస్తున్నవి. సరిహద్దుల తగాదాలు సముచితంగా పరిష్కారం గాకుండా, రాష్ట్రాల పునర్నిర్మాణం సమగ్రం కాజాలదు. కొండొకచో తగాదాలు ఏర్పాటుకాకపోయినా, కనీసం కొన్ని న్యాయ సంఘాలనేర్పరచైనా సరిహద్దుల సమస్యలను సమరసంగా పరిష్కరించుటకు ప్రభుత్వం పూనుకోవలసియుంటుంది.

◆ ◆ ◆

భారతదేశ ఈశాన్యసరిహద్దులో అస్సాంలో నాగా పర్వతాల్లో చాల కాలంగా జరుగుతున్న నాగజాతి పితూరీపై ఈవారం లోక్‌సభలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం మంచి ప్రాధాన్యాలను తోలగించింది. నాగజాతీయోద్యమ స్వాతంత్ర్యరాజ్య వాంఛ సమంజసంకాదు. బర్మా, యింకిరూ దేశాల సరిహద్దుల్లో ఒకమూల చిన్న ప్రత్యేక స్వతంత్రరాజ్యం నెలకొనడం కేవలం విడ్డూరం. తప్పకొని

—కొరవ 6 వ పేజీలో


## కామినియా హేర్ ఆయిల్

"మృదువైన పరిమళముగలిగి, దట్టమైన శిరోజముల నభివృద్ధిచేయుట నిశ్చయము" అని భరతనాట్య నర్తకి 'వైజయంతిమాల' చెప్పుచున్నది.

కామినియా తలనూనె ఒత్తైన శిరోజములు, పొడవైన వెండ్రుకలు, కాంతివంతమైన కురులు అభివృద్ధిచేసి, తలలో చుండును మాన్పును.




Sole Agents for Andhra State:- M/s Vijaya Agencies, P. B. No. 109, VIJAYAWADA-1.

